

# దగా!

రచన: శ్రీ బి. వి. పట్నాయక్.

"ఏమిటండి బజారులో కె. జి. వంకాయలు రెండురూపాయాలా? అయితే మరి మా ఇంట్లో అద్దెకున్న అబ్బాయి రూపాయికి తెచ్చాడే" అని ఆ యింటి యజమాని రంగనాయకమ్మ అంది.

'ఓహో! అలాగా మా ఆయనగారు మాత్రం రెండురూపాయలకు తెచ్చారు మీవి వాడి చడిపోయిన వంకాయలేమో!' అని ప్రక్కింటి యశోదమ్మ అన్నది.

'కావలిస్తే నేను తెస్తాను చూడండి' అంటూ ఇంట్లోనికి వెళ్ళింది. ఇంట్లోవున్న వంకాయలు తెచ్చి చూపించింది. 'వంకాయలు చూడండి చాల సజ్జువి, ఇంకా ఈ వంకాయలకు రుచి కూడ ఎక్కువే. మొత్తానికి మీ ఆయనగారు పప్పులో కాలేశారు' నవ్వుతూ అన్నది రంగనాయకమ్మ.

♦ ♦ ♦

రంగనాయకమ్మ ఆ ఇంటి యజమాని. తన భర్త మూడేళ్ళ క్రిందట చనిపోయాడు. ఆవిడకి తోడుగా ఎవ్వరూ లేరు. ఆస్తి మాత్రం ముప్పై వేలు దాకా వుంటుంది. వడ్డీలకు అప్పులు ఇస్తుండేది. వచ్చే వడ్డీ డబ్బులతో కాలం గడిపేది. బంగారం మాత్రం ఓ పది తులాలు వుంటుంది గొలుసు వుంగరాలు గాజులు రూపాన. ఆస్తి ఎవ్వరైనా దోచుకుపోతారేమో అని భయంతో తను ఒక గదిలోవుంటూ ఇంకోగదిని అద్దెకి ఇచ్చింది. ఆ అద్దెకున్న అబ్బాయే రూపాయికి కె. జి. వంకాయలు తెచ్చింది.

ఓరే అబ్బాయి వేను మన ప్రక్క ఇంటిలో వుంటున్న యశోదమ్మగారి భర్త కె. జి. వంకాయలు రెండురూపాయలకు తెచ్చారు. మరి నువ్వు రూపాయికి తెచ్చావే చాల ఆశ్చర్యంగా వుందే అంటూ వేను వుండే గదికి వెళ్ళింది రంగనాయకమ్మ.

ఇంతచిన్న విషయానికి ఎందుకు ఆశ్చర్యాం, నాకు తెల్సిన ఒక ఫ్రండ్ కొట్టుపెట్టాడు. తనకు కిట్టిన ధరకు నాకు ఇస్తున్నాడు అంతే దీనికి మీరు గాబరా పడనక్కర్లేదు నవ్వుతూ అన్నాడు వేను. అదిసరే మీ ఆవిడను ఎప్పుడు తీసుకువస్తావు? అని దీర్ఘంగా ప్రశ్నించింది రంగనాయకమ్మ. 'ఆం... ఈ నెలాఖరున మా అత్తివారింటికి వెల్తున్నాను. అప్పుడు తీసుకు వస్తాను' అన్నాడు వేను.

♦ ♦ ♦

రోజులు గడిచాయి. వేను తన భార్యతో

సహా ఇప్పుడు రంగనాయకమ్మ ఇంట్లో వుంటున్నాడు.

ఏమండి మీకేం పిచ్చిపట్టిందా? బజారులో కె జి. బీరకాయలు మూడు రూపాయలయితే రూపాయికి తెచ్చానంటూ రంగనాయకమ్మకు ఇచ్చారు డబ్బు ఎక్కువైపోయిందా! అంత డబ్బు ఎక్కువైతే నాకు ఒక పట్టుచీర తీసుకురండి. అనవసరంగా మీరు డబ్బులు తగలేయకండి అన్నది కోపంతో వేణు భార్య

ఓ పిచ్చిముఖమా ఇన్నాళ్ళకి నువ్వు నాకు మంచి ప్రశ్న వేశావు. నిజంగానే బజారులో కె జి బీరకాయలు మూడురూపాయిలే దాని నేను రూపాయికి కె జి తెచ్చానని ఎందుకు చెప్పానో తెలుసా? రంగనాయకమ్మ దగ్గర సుమారు పదితులాల బంగారం వుంది. ఇప్పుడు మనం నమ్మకంగా వుండి, రెండు రోజులు పోయాక పెళ్ళికి వెళ్తున్నాం అని చెప్పి ఆవిడ దగ్గర వుండే బంగారం వస్తువులను అడుగుదాం మనమీద నమ్మకంతో రంగనాయకమ్మ ఇస్తుంది ఆ రోజుతో మనం ఈ వూరిలో పరారీ అవుతాం ఎలావుంది నా ఐడియా? నవ్వుతూ అన్నాడు వేణు.

ఆ ఐడియా ఏదో ముందు ఏడవకూడదు. మన ఇద్దరిమధ్య ఇంత రభస జరిగేదేమిటి ఏదైనా మీది బంగారం బుర్ర లెండి ఇంతకీ మన పరారి ఎప్పుడు ఆనందంగా అన్నది వేణు భార్య.

మన పరారి సంగతి అటువుంచు ఈ నమ్మకం





శరవణా

పిండిరుబ్బే యంత్రములు

(శరవణా గ్రైండర్స్)

- టెక్నాలజీతో తయారుచేస్తున్నాము.
- ఒక సంవత్సరం గ్యారంటీ.
- పెద్ద పట్టణములలో ఉచితంగా ఎల్లప్పుడూ సర్వీస్ చేసిస్తాము.

: తయారించువారు :

శరవణా యింజినీరింగ్ ట్రేడర్స్

కోయంబత్తూరు - 641 002

--: Stockists :--

Neetha Trading Agencies, Bombay-14. Phone : 440490

V. G. Paneerdas & Co., Sion, Bombay-22. Phone : 474789

Tamilnadu Stores, Karolbaugh, New Delhi-5. Phone : 567320

Karthik Enterprises, Madras-28. Phone : 71624

ఇంకా చాలదు. రంగనాయకమ్మకి. నువ్వు రేపటునుండి ఆవిడ పనుల్లో సహాయం చెయ్యి రంగనాయకమ్మకి సొంత కూతురిలా వుండాలి. అప్పుడు మన ఐడియా ఫలిస్తుంది. భర్త చెప్పేక భార్య చెయ్యకేంటా వుంటుందా? ఇది అనాది నుండి వస్తున్నదేగా. అలాగే మీరు చెప్పేటట్టే చేస్తాను అన్నది వేణు భార్య.

* * *

రంగనాయకమ్మ పిన్నిగారు వంటచేస్తున్నారా? ఏమిటి మీరు ఒక్కరు ఇల్లు వూడ్చడం మొదలు ఇంటి వంటవరకు మీరు చేస్తుండే పనులు చూస్తుంటే నాకు జాలేస్తుంది. మీరు అలా కూర్చోండి నేను పొయ్యి సర్దుతాను అంటూ పొయ్యి దగ్గరకు వెళ్ళింది వేణు భార్య. అదేమిటమ్మా నువ్వు ఎందుకు చెయ్యడం అన్నది రంగనాయకమ్మ. పర్వాలేదు పిన్నిగారు మనలో మనకేంటి నవ్వుతూ అన్నది వేణు భార్య. నాకు కూతుర్లులేని కొరత నువ్వు తీరుస్తున్నావమ్మా కన్నీళ్ళతో అన్నది రంగనాయకమ్మ.

'ఏమండి పూర్తిగా నమ్మకం ఏర్పడింది మన మీద ఇక మన ప్రయాణం సంగతి అన్నది వేణు భార్య అయితే రేపే రంగనాయకమ్మతో చెప్పేదాం' అన్నాడు వేణు.

పిన్నిగారు రేపు మా చెల్లిల పెళ్ళికి వెళ్ళాలనుకుంటున్నాం అన్నది వేణు భార్య మీ చెల్లిల. ఎన్నో చెల్లెలమ్మ అని అడిగింది రంగనాయకమ్మ. ఇది నా మూడో చెల్లెలు ఈ చెల్లి పేరే భారతి. ఈ చెల్లలకు పార్వతీపురంలో వుంటున్న రమారావుగారి అబ్బాయి శేఖర్ కు ఈ పెళ్ళి. అక్కడకు అందరూ చదువుకున్న వారు ఇంకా పెద్దపెద్ద కుటుంబాలకి చెందిన


# 'ఎస్' బీడీల ఎగుమతి




కెనడా స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు అనేక దేశాలకు మెస్సర్సు. ఎ. షాబీబిన్ రహమాన్ అండ్ సన్సు గుడియాత్తం వారు ఉత్పత్తి చేయు 'ఎస్' బీడీలు ఎగుమతి అవుతున్నాయి. అంతేకాదు. అనేక ఇంటర్నేషనల్ ఫైర్సులో వీటిని ప్రదర్శనముగా పెట్టారు జర్మనీ (లీప్‌జిగ్ ఫైర్) స్వీడన్ బెల్జియం సింగపూర్ మున్నగు దేశాలలోనే కాక, అనేక ఆఫ్రికన్ దేశాలలోని ప్రదర్శనాలలో కూడా వీటిని ప్రవేశపెట్టారు. 'ఎస్' బీడీలకు వారు తయారుచేసిన 20 శాల్తీలుగల సిగరెట్ పెట్టెవంటి పాకెట్టో కొత్త రూపు, అందచందాలు కూడా ఏర్పడ్డాయి.

ఆద్యంతన భవిష్యత్తులో అమెరికా, యూరోపు ఖండాలలో నాగరిక ప్రజలలో సైతం అభిమానులను పెంచుకొని 'ఎస్' బీడి సుస్థిరమైన స్థానం ఆక్రమించగలదను నమ్మిక ఏర్పడ్డది ప్రాచ్య ప్రాశ్చాత్య దేశాలలో లభించిన విశేష ప్రోత్సాహం దానిని దృఢపరుస్తున్నది.

# "SELEKT"

**Motors and Pumps**

IS : 325



For : - EFFICIANCY, ECONOMY AND TROUBLE FREE SERVICE



Manufactured by :

## CHITRA INDUSTRIES

COIMBATORE - 641 005.

Grams: "SELECT PUMP" Phone: 44548

: సేల్స్ బ్రాంచ్ :

## చిత్రా యిండస్ట్రీస్

5-1-446, రాణిగంజ్

సికిందరాబాద్-3 (ఎ. పి.) ఫోన్ : 77826

డిస్ట్రిబ్యూటర్స్ :

## లక్ష్మీ ఏజెన్సీస్

రాణిగంజ్ : : సికిందరాబాద్-3.


వాళ్ళు అక్కడికి వస్తారు అందర ముందు తిరగడానికి నా మెడ బోడిగా వుంటుంది నాకు సిగ్గేస్తుంది కూడ. అందుకు మీ దగ్గర వుండే గొలుసు గాజులు ఇస్తే వేసుకొని పెళ్ళికి వెళ్తాను. అట్నుండి వచ్చిన వెంటనే మీ వస్తువులు మీకు జాగ్రత్తగ ఇచ్చేస్తాను అన్నది వేను భార్య.

దానికేమి భాగ్యమమ్మ తీసుకు వెళ్ళు ఈ వుంగరం కూడ తీసుకు వెళ్ళు అంటూ గొలుసు, గాజులు, వుంగరం చేతికిచ్చింది రంగనాయకమ్మ. పిన్నిగారు మీ మేలు మర్చిపోలేనండి ఇవి జాగ్రత్త మీకు తిరిగి వచ్చేటప్పుడు ఇచ్చేస్తాను. కాని ఈ రెండు రోజులు మేము లేకపోవడం మీకు ఇబ్బంది కలుగవచ్చు ఇల్లు అంతా జాగ్రత్తగా చూసుకోండి. ఇక బయలు దేరతాం అన్నది వేను భార్య.

వస్తానండి రంగనాయకమ్మగారు అన్నాడు వేను, వస్తానండి పిన్నిగారు అన్నది వేను భార్య. సుఖంగా వెళ్ళి లాభంగా రండి అన్నది రంగనాయకమ్మ.

అనే రోజుకి వేను, వేను భార్య రాకపోయేసరికి రంగనాయకమ్మ గుండె జల్లుమంది. రోజులు గడిచిపోతున్నాయి బంగారం జ్ఞాపకం తెచ్చుకుంటూ రోజు విచారించేది రంగనాయకమ్మ అప్పటి నుండి తన ఇంటిలో వున్న భాగానికి అద్దెకిచ్చేది కాదు. వాళ్ళు చేసిన దగాను తిట్టుకుంటుండేది తన తెలిసి తక్కువ తనానికి కూడ తిట్టుకుంటుండేది.

---

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రం బాధ్యులు కాదు. —సంపాదకుడు.